చెట్టును ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

సూర్యచంద్రరావుపేట వద్ద తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

విజయవాడ నుంచి ద్వారకాతిరుమల వెళ్తున్న ఏలూరు డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు మండల పరిధిలోని సూర్యచంద్రరావుపేట వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనున్న కొబ్బరి చెట్టును ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 50 మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. ఒకరిద్దరికి స్వల్ప గాయాలు మినహా మిగిలిన అంతా సురక్షితంగానే బయటపడ్డారు. ప్రమాదం జరగ్గానే స్థానికులు స్పందించి అత్యవసర ద్వారం ద్వారా ప్రయాణికులను బయటకు తీసుకొచ్చారు. కారును తప్పించే క్రమంలోనే బస్సు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

నూజివీడులో..

ద్వారకాతిరుమల మండలం గ్రోదెజ్ ఫ్యాక్టరీ వద్ద

కార్మికుల కన్నెర్ర

నిరంకుశంగా లేబర్ కోడ్‌ల అమలుపై

కోడ్‌లు రద్దు చేసి 29 కార్మిక చట్టాలను యథాతథంగా అమలు చేయాలి

సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన నిరసనలు : లేబర్ కోడ్ గెజిట్ ప్రతుల దహనం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కార్మికులు అనేక పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. స్థానిక శనివారపుపేట గాలిగోపురం వద్ద శనివారం ఉదయం భవన నిర్మాణ కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు, యజమానులతో బేరసారాలు నడిపే హక్కు, ఇలా అనేక కార్మిక హక్కులను లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అత్యధికంగా ఉపాధి పొందుతున్న భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఆటోడ్రైవర్లు, గిగ్ వర్కర్లు వంటి అనేక అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, లేనిపక్షంలో అన్ని రంగాల కార్మికులను సమీకరించి దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని, దానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ధర్నాకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు అధ్యక్షత వహించగా సిఐటియు నగర కార్యదర్శి ఎం.ఇస్మాయిల్, నేతలు జి.సాంబశివరావు, బి.రాజు, ఎం.కుసుమ, వాసా సత్యనారాయణ తదితరులు నాయకత్వం వహించారు.

ఎఐటియుసి ఆధ్వర్యాన

కార్మిక హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్ల అమలును సిద్ధపడటాన్ని వ్యతిరేకిస్తూ శనివారం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డాంగే, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడారు.

ఐఎఫ్‌టియు నిరసన

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడ్లు అమలు చేయడాన్ని నిరసిస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నేత యర్రా శ్రీనివాసరావు మాట్లాడారు మిసాల రమణ, మంగం అప్పారావు, కోరాడ అప్పారావు, రంగాల నూకరాజు పాల్గొన్నారు.

భీమడోలు: కార్మికుల కష్టాన్ని మరింత కొల్లగొట్టేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో భీమడోలులోని సివిల్ సప్లయిస్ హమాలీ గొడౌన్ వద్ద, పూళ్ల రైస్‌మిల్లు వద్ద శనివారం ఉదయం కార్మికులు నిరసన తెలిపారు. ఈ నిరసనను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కోకన్వీనర్ బెండి శ్రీనివాస్, పైడి అప్పారావు, త్రినాధ సోమేశ్వరరావు, దుర్గారావు పాల్గొన్నారు. లేబర్ కోడ్ నోటిఫికేషన్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు.

నూజివీడు టౌన్: లేబర్ కోడ్ల రద్దు కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్ వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నేతలు ఎన్ఆర్.హనుమాన్లు, జయలక్ష్మి, ఆదిలక్ష్మి, మరియదాసు, రజిని, శ్యామలాదేవి, ప్రసాద్ పాల్గొన్నారు.



ఏలూరులో..

జంగారెడ్డిగూడెంలో..

కలిదిండిలో..

చింతలపూడిలో..

జంగారెడ్డిగూడెం: లేబర్ కోడ్స్ ఆపాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన స్థానిక జగజ్జీవన్‌రామ్ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పి.సూర్యారావు మాట్లాడారు. లేబర్ కోడ్‌లు పూర్తిగా యాజమాన్యానికే మేలు చేసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో ఆయా సంఘాల నేతలు బి.బాలరాజు, డి.ఆశీర్వాదం, బి.నాని, ఎం.సునీల్, జివిఎస్.నారాయణ, కెవిఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి: లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా పట్టణంలో ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్ద సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ నత్త వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు ఎస్‌కె.కాలేషా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్.నారాయణ ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు తుర్లపాటి బాబు మాట్లాడారు. సిపిఎం మండల కన్వీనర్ పి.పాండురంగారావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు సరోజిని, హేమలత, శ్యామల, అరుణ, పుణ్యవతి, బి.సరళ, అశ్విని, కంచర్ల గురవయ్య, దేవగురు సత్యనారాయణ, అప్పారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కుక్కునూరు రూరల్: లేబర్ కోడ్‌లు తీసుకురావడం చాలా దుర్మార్గమని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ విమర్శించారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు నాయకులు తిరోజుల సురేష్, కార్మికులు నెర్రబోయిన సాయిరాం, సోడే వెంకటేష్, కడారి తిరపతయ్య, ముత్తేష్, నాగరాజు, జోగారావు, గరటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోలవరం: లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, కోడ్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పిఎల్ఎస్.కుమారి, ఆదివాసీ గిరిజన సంఘం నేత కారం భాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు సత్యవేణి, మణి, దేవి, మల్లీశ్వరి, తాజ్ సుల్తాన్, వరలక్ష్మి, కుబేర, పుష్ప, మల్లిక, భార్గవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను యథాతథంగా అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పి.బాలకృష్ణ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలు వల్ల ఎనిమిది గంటల పని హక్కు కోల్పోతామన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ వంటి చట్టాలు నిర్వీర్యమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోడ్‌లు రద్దు చేయకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం లేబర్ కోడ్‌ల ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో ఆర్‌వి.రాజు, ఎంవి.సుబ్బారావు, హరేంద్రబాబు, రాంబాబు పాల్గొన్నారు.

కలిదిండి: కార్మిక సంఘాల, ప్రతిపక్షాల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ మోడీ సర్కార్ 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గ చర్య అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రవి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. కలిదిండి ప్రధాన సెంటర్లో కార్పొరేట్లకు ఊడిగం చేసేలా ఉన్న లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ కార్మిక, రైతుసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇటీవల బీహార్‌లో ఎన్నికలు ముగిసిన వెంటనే కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తేవడం బిజెపి ప్రభుత్వ నిజస్వరూపం వెల్లడైందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు, సిఐటియు మండల కార్యదర్శి జక్కుల మహేష్, కార్మిక సంఘాల నాయకులు వీరవల్లి భాస్కరరావు, శ్రీకాంత్, వినోద్ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఏలూరు జిల్లాగా రూపొందించేందుకు కృషి

బహిరంగ మలవిసర్జన ఉండరాదు

సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదించండి

అధికారులతో కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు జిల్లాను స్వచ్ఛ ఏలూరు జిల్లాగా రూపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా అధికారులు, ఎంపిడిఒలతో శనివారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఎక్కడా బహిరంగ మలవిసర్జన జరగకుండా చూడాలని, ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలాల్లో అవసరమైన సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలను సోమవారం సాయంత్రం నాటికి పంపాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా సేకరించిన చెత్తను తడి, పొడి చెత్త కింద విభజించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. కొబ్బరి, ప్లాస్టిక్ వ్యర్థాలను సాంప్రదాయ రీతిలో నిర్వహణపై ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ శ్రీహరి, డిపిఒ కె.అనురాధ, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

డిసెంబర్ 26 నుంచి జాతీయ నృత్య పోటీలు

ఏలూరు అర్బన్: ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ నృత్యసంస్థ అభినయ నృత్యభారతి 30వ జాతీయ నృత్యోత్సవాలు, నృత్యపోటీలు-2025 డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో వైఎంహెచ్ఎ హాలులో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య దువ్వి హేమసుందర్, ఆహ్వాన సంఘం కార్యదర్శులు లేళ్ల వెంకటేశ్వరరావు, దువ్వి రామారావు తెలిపారు. ఉత్సవాల కరపత్రాన్ని హేలాపురి లయన్స్ క్లబ్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న నృత్యోత్సవాలకు సుమారు 10 రాష్ట్రాల నుండి వివిధ శాస్త్రీయ నృత్య కళాకారులు విచ్చేస్తున్నారని, పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 500 మంది చిన్నారి నర్తకులు విచ్చేసి వారి ప్రతిభ ప్రదర్శించనున్నారని వివరించారు. నృత్యకౌముది, సేవాతపస్వి, నృత్య తపస్వి వంటి అవార్డులతోపాటు గెలుపొందిన చిన్నారులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, షీల్డ్స్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ పూర్వపు గవర్నర్ మురళి మోహనరావు, మొదటి ఉప గవర్నర్ డాక్టర్ డి.సుబ్బారావు, క్లబ్ అధ్యక్షులు బివివి.సత్యనారాయణ, కార్యదర్శి దుష్యంత్ చౌదరి పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో బాలోత్సవం-6

విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఏలూరు

వచ్చే డిసెంబర్ 12, 13 తేదీల్లో వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ స్కూలులో నిర్వహించే బాలోత్సవం-6లో ఎక్కువ విద్యాసంస్థల నుండి ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా జయప్రదం చేయాలని బాలోత్సవం ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎంఎస్.కుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక హేలాపురి బాలోత్సవం కార్యాలయంలో ఈ నెల 9న నిర్వహించిన బాలోత్సవ మొదటి దశకు సంబంధించిన బాలల అంశాలైన రైమ్స్ పద్యాలు, ఫ్యాన్సీ డ్రెస్, చిత్రలేఖనంలోని సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారి జాబితా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి నిర్వాహక కార్యదర్శి గుడివాడ నరసింహారావు స్వాగతం పలుకగా ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ జాబితాల్లో చిత్రలేఖనానికి సంబంధించి 24 మందిని, బాలల అంశాలకు సంబంధించి 35 మందిని ప్రకటించారు. అనంతరం ఎంఎస్.కుమార్, దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. బహుమతులను డిసెంబర్ 14వ తేదీన సిఆర్ రెడ్డి కాలేజీ ఆడిటోరియంలో జరిగే సభలో ఇస్తారన్నారు. గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ ఈ నెల 9న పాల్గొన్న ప్రతి విద్యార్థికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌తోపాటు చిరు బహుమతి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం నిర్వాహక కమిటీ సభ్యులు పి.ఆంజనేయులు, పి.సూర్యప్రకాష్, వై.నిర్మల, కె.జనని, కె.శ్రీనివాసరావు, రాజేశ్వరి, సూర్యలక్ష్మి, శాంతామణి పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందిస్తున్న నిర్వాహకులు

ప్రణాళికతో మార్కులు 'పది'లం

- విడుదలైన పదో తరగతి పరీక్షల షెడ్యూల్
- 6 నుంచి వంద రోజుల ప్రణాళిక అమలుకు కసరత్తు
- ఉత్తీర్ణతా శాతం పెంపునకు ఉపాధ్యాయ గణం సమిష్టి కృషి

జువ్వలపాలెం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ

ప్రజాశక్తి - కాళ్ల

పదో తరగతి పరీక్షల టైమ్‌టేబుల్ వచ్చేసింది. మార్చి 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో నవంబర్ నెలాఖరులోగా సిలబస్ బోధన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. డిసెంబరు ఆరో తేదీ నుంచి వంద రోజుల ప్రణాళిక అమలు చేయనున్నారు. వంద రోజుల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలు చదివించి వారాంతపు పరీక్షలు నిర్వహిస్తారు. తద్వారా పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యా శాఖాధికారులు కసరత్తు చేస్తున్నారు. కొన్నేళ్లుగా జిల్లా ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పడిపోయింది. గతేడాది పదోతరగతి ఫలితాల్లో జిల్లా 16వ స్థానంలో నిలిచింది. ఈసారి 10వస్థానం లోపు ఉండాలనే పట్టుదలతో జిల్లా విద్యాశాఖ ముందుకెళ్తోంది. ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఇప్పటి నుంచే దిశానిర్దేశం చేస్తోంది.

జిల్లా నుంచి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలల నుంచి 12,890 మంది, ప్రయివేట్ పాఠశాలల నుంచి 10,887 మంది విద్యార్థులు చదువుతున్నారు.

6 నుంచి వంద రోజుల ప్రణాళిక

వంద రోజుల ప్రణాళిక డిసెంబరు ఆరో తేదీ నుంచి అమలు కానుంది. ఈలోగా విద్యార్థుల ప్రతిభా పాటవాలను అంచనా వేస్తున్నారు. వారిని ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజిస్తున్నారు. త్వరలో ఈ ప్రక్రియ పూర్తి కానుంది. విద్యార్థులను చదివించేటప్పుడు ఎ, బి కేటగిరి విద్యార్థులను ఒకలా చదివించడంతోపాటు, సి, డి కేటగిరి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. వీరికి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు ఏర్పాటు నిర్వహించనున్నారు.

ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు

పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. నెలాఖరులోగా నియోజకవర్గాలవారీగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు చేపట్టడంతోపాటు వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం తాత్కాలిక షెడ్యూల్ ప్రకటించింది. పది పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు పాఠశాల విద్యాశాఖ ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో ప్రత్యేక వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. పాఠశాలల్లో అదనపు తరగతుల నిర్వహణతోపాటు మరికొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది.

మెరుగైన ఫలితాల సాధనకు చర్యలు ★ ★ ★

రవిశంకర్, ప్రధానోపాధ్యాయులు, జువ్వలపాలెం గోకరాజు రంగరాజు హైస్కూల్

మండలంలో ప్రభుత్వ పాఠశాలలు తొమ్మిది ఉండగా ఇందులో పదో తరగతి పరీక్షలకు 633 మంది హాజరవుతున్నారు. డిసెంబరు 5న మెగా పేరెంట్స్ మీటింగ్ జరగనుంది. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలుకు విద్యాశాఖ సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధ్యాయులకు దీనిపై సూచనలు అందించాం. పదో తరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు చర్యలు తీసుకుంటాం.

మెరుగైన ఫలితాలు సాధిస్తాం.. ★ ★ ★

డి.శ్రీనివాసరావు, కాళ్ల ఎంఇఒ-1

పది ప్రణాళికకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ అధికారులు దిశానిర్దేశం చేశారు. పది ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా తరగతులు నిర్వహిస్తాం. పదో తరగతి విద్యార్థులు ఇటీవల పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులతో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతోపాటు ఎప్పటికప్పుడు వారికి పరీక్షలు నిర్వహిస్తారు. డిసెంబరు ఆరో తేదీ నుంచి 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నాం.

ఆర్‌టిసి బంకులో అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

అసలైన కారకులను గుర్తించి చర్యలు చేపట్టాలి

నలుగురు ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తేయాలి

డిపో వద్ద ఆర్‌టిసి కార్మికుల ధర్నా

ధర్నాలో నినదిస్తున్న ఆర్‌టిసి కార్మికులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆర్‌టిసి యాజమాన్యంలోని ఏలూరు పెట్రోల్ బంకులో సొమ్ము దారి మళ్లింపుపై సమగ్ర విచారణ చేసి అసలైన బాధ్యులను గుర్తించి శిక్షించాలని, ఆయిల్‌బంకు స్కామ్‌కు సంబంధం లేని ఉద్యోగులకు ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్‌టిసి ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగులు రెండో రోజు శనివారం ఏలూరు డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ ఏలూరు డిపో గౌరవాధ్యక్షులు వై.శ్రీనివాసరావు, ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి టికె.రావు మాట్లాడుతూ ఆర్‌టిసిలో అవినీతి జరిగిన చోట డబ్బులు కడితే కేసులు మాఫీ చేసే చట్టం ఎక్కడుందో తెలపాలన్నారు. డీజిల్ ఆయిల్ బంకు నిర్వహణలో సరైన విధి విధానాలు నిర్ణయించి బాధ్యులకు విధులు కేటాయించలేదని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై బాధ్యతలు ఉంచారని గుర్తు చేశారు. రూ.83 లక్షల అవినీతి జరిగితే దానికి సంబంధం లేని ఉద్యోగులను బాధ్యులను చేయడం సరైంది కాదన్నారు. మొత్తం తొమ్మిది మందితో సుమారు రూ.50 లక్షలు ఇప్పటి వరకూ కట్టించి వారిని ఈ కేసు నుండి తప్పించి, డబ్బులు కట్టలేదని అన్యాయంగా ఏలూరు డిపోలో సస్పెండ్ చేసిన నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకుని ఈ డీజిల్ స్కామ్‌పై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, ఎవరు తప్పు చేశారో పోలీసులు నిర్ధారించాకే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో, ఎలాంటి లైసెన్స్ లేని వారితో కండక్టర్ డ్యూటీ చేయిస్తున్నారని, ఏదైనా నష్టం జరిగితే ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. అధికారులు వెంటనే సస్పెండ్ చేసిన నలుగురిని విధుల్లోకి తీసుకోకపోతే సోమవారం నుంచి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇయు నేత డి.ఆంజనేయులు, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి ఎ.రమేష్, ధనుంజయ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసిలో అక్రమ సస్పెన్షన్లను ఉపసంహరించుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ఆర్‌టిసి పెట్రోల్ బంకులో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెట్రోల్ బంకులో అవినీతి జరిగితే గుట్టుచప్పుడు కాకుండా ఏలూరు డిపో మేనేజర్‌తో సహా తొమ్మిది మంది నుండి రూ.50 లక్షలకు పైగా వసూలు చేసి వారిని కేసు నుంచి పక్కకు తప్పించడం దారుణమని పేర్కొన్నారు. డబ్బులు తిరిగి చెల్లిస్తే దోషులపై చర్యలుండవా అని ఆయన ప్రశ్నించారు. తాము తప్పు చేయలేదని అందువల్ల సొమ్ము రికవరీ చేయాల్సిన అవసరం లేదని నిజాయతీగా నిలబడిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం ఆర్‌టిసి ఉన్నతాధికారులకే చెల్లిందని ఆయన విమర్శించారు. తక్షణం సస్పెండ్ చేసిన నలుగురు ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని, మొత్తం కుంభకోణంపై పోలీసులతో దర్యాప్తు చేయించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుంభకోణం వెనుక అసలు సూత్రధారులను గుర్తించి, ఇటువంటి అవినీతి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

జంగారెడ్డిగూడెం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని రవి డిమాండ్ చేశారు. తరగతి గదిలోనే పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమని పేర్కొన్నారు. దీని వెనుక అసలు కారణాలను సమగ్ర విచారణ ద్వారా వెలికితీసి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా వసతిగృహాల్లో వసతులు, రక్షణ తదితర విషయాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

వాతావరణ మార్పులతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - ముదినేపల్లి

వరి కోతలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికలతో మండలంలోని రైతుల్లో ఆందోళన మొదలైంది. గత నెలలో మొంథా తుపాన్ కారణంగా పాలు పోసుకునే, గింజ గట్టిపడే దశలో ఉన్న వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. దాని నుంచి కోలుకుని కోతలు మొదలుపెట్టిన రైతన్నలు ప్రస్తుత వాతావరణ మార్పులతో బెంబేలెత్తుతున్నారు. గత నెలలో తుపాన్ కారణంగా ఇప్పటికే పలుచోట్ల తాలు కంకులు దర్శనమిస్తున్నాయి. మరికొన్నిచోట్ల మానుగాయి తెగులు వ్యాపించి ధాన్యం నాణ్యత పూర్తిగా దెబ్బతింది. తుపాన్ కారణంగా ఎకరాకు ఐదు నుంచి పది బస్తాల వరకు దిగుబడులు తగ్గిపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఈ తరుణంలో వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. దీంతో మిషన్ ద్వారా కోత కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని పూర్తిగా ఆరకముందే రైతులు మిల్లులకు తోలేందుకు పోటీ పడుతున్నారు. తేమ శాతం ఎక్కువగా ఉండటంతో మిల్లర్లు ధర తక్కువ చెబుతున్నారని పలువురు రైతులు చెబుతున్నారు. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 2,200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయాధికారి వేణుమాధవ్ తెలిపారు. మండలంలో 14,500 ఎకరాల్లో వరి సాగు చేయగా ఇప్పటివరకు 2,500 ఎకరాల్లో వరి కోతలు పూర్తయినట్లు ఆయన తెలిపారు.

చైత్ర ఆసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

చైత్ర ఆసుపత్రిపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో నిర్వహణ పరిపాలన విభాగాలను అన్ని శాఖల సమన్వయంతో సోదాలు చేస్తున్నామని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏలూరు విభాగం డిఇ శ్రీనివాసన్ అని తెలిపారు. నగరంలోని అశోక్‌నగర్ ప్రాంతంలో చైత్ర హాస్పిటల్‌ను హరి భగవాన్ అనే డాక్టర్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన అధికారులు, మున్సిపల్, డ్రగ్ కంట్రోల్, డిఎంహెచ్ఒ, ఫైర్, సేఫ్టీ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీల సమయంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఇ శ్రీనివాసన్ మీడియాతో మాట్లాడుతూ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలపై శనివారం చైత్ర హాస్పిటల్‌లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఆసుపత్రి నిర్వహణ పరిపాలన విభాగాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రికార్డుల్లో కొన్ని అవకతవకలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. కాలం చెల్లిన మందులను కూడా గుర్తించామని తెలిపారు. ఈ దాడుల అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

కొనసాగిన మొక్కజొన్న రైతుల రిలే దీక్షలు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ నుంచి డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పంగిడిగూడెం శివారు హనుమాన్ గూడెంలో బాధిత మొక్కజొన్న రైతులు శనివారం నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ మండలంలోని పంగిడిగూడెం శివారు హనుమాన్‌గూడెంలో మొక్కజొన్న రైతులు సీడ్ ఆర్గనైజర్ చేతిలో మోసపోయారని, వారికి న్యాయం చేయాలని కోరారు. కంపెనీల పేరు లేకుండా స్థానికంగా కొంతమంది మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్లు విత్తనాలు అమ్ముతూ అమాయకులైన కొందరు రైతులను మోసగిస్తున్నారని, స్థానిక వ్యవసాయ అధికారులకు వీటి పట్ల ఎలాంటి నియంత్రణ లేదని, దీంతో రైతులు తీవ్రంగా మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కంపెనీలకు అనుకూలంగా ఉంటూ చట్టాలు చేస్తుందే తప్ప రైతులకు అనుకూలంగా నిర్ణయాలు చేయకపోవడం విచారకరమన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోసపోయిన మొక్కజొన్న విత్తన రైతులు వీరవల్లి శివ నాగరాజు, వీరవల్లి మోహనరావు, వీరవల్లి వీర వెంకట్రావు, గుర్రం పాపారావు, వీరవల్లి నాగేంద్రరావు, వీరవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాలేజీలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి - ముదినేపల్లి


విద్యార్థులకు వివరిస్తున్న ఫార్మాసిస్ట్ అక్షిత

స్థానిక విజయ ఫార్మసీ కాలేజీలో శనివారం 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత మాట్లాడుతూ వ్యాక్సినేషన్ తయారీతో పాటు వ్యాక్సిన్లను ఏవిధంగా, ఎప్పుడెప్పుడు వినియోగించాలో, వివిధ జాతీయ టీకా దినోత్సవాల గురించి వివరించారు. అనంతరం ఫార్మసిస్ట్ అక్షిత వాక్సినేషన్ కేంద్రంలోని సౌకర్యాల గురించి విద్యార్థులకు తెలిపారు. వాటిని ఏవిధంగా తయారీ కేంద్రాల నుంచి క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందించటం జరుగుతుందో వివరించారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో అందించిన "టీకా వినియోగంలో ఫార్మసిస్టుల పాత్ర" అంశంపై ఫార్మాసిస్టులు మందుల తయారీతో పాటు సురక్షితమైన టీకాలను అందించగలిగే విధంగా ఫార్మాసిస్టులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ వినయ్‌కుమార్ విద్యార్థులకు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల కృష్ణుడు, డైరెక్టర్ తనూజ మాట్లాడుతూ కోవిడ్-19 వంటి ప్రాణాంతక వ్యాధులకు భారత దేశం అత్యంత తక్కువ కాలంలోనే టీకాను తయారు చేయటంతో పాటు ప్రపంచ దేశాలకు సరఫరా చేసే విధంగా ఫార్మా రంగం అభివృద్ధి చెందిందని, అటువంటి టీకాల వినియోగంలో ప్రజలను చైతన్య పరిచే విధంగా ఫార్మాసిస్టులు మరింత ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అఖిలాంధ్ర వికలాంగుల సేవాసమితి మానవసేవే మాధవసేవ ఆధ్వర్యంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వికలాంగులకు నిత్యావసర సరుకులు అందించారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్‌కుమార్ చేతుల మీదుగా వికలాంగుల కుటుంబాలకు బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందిచంఆరు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ పేరుతో చేస్తున్న సేవ అద్భుతమని కొనియడారు. సంస్థ అధ్యక్షులు మామిడిపల్లి నాగభూషణం మాట్లాడుతూ వైకల్యంతో బాధపడుతున్న వారు ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. సెక్రటరీ నక్క రాము, కోశాధికారి అలిబిలి దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యురాలు తెరిసా, జాయింట్ సెక్రటరీ సుధ, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి దాతల సాయం ప్రశంసనీయం

ప్రజాశక్తి - కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఆడమిల్లి గ్రామానికి చెందిన కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ జుజ్జూరి బాబ్జి, కళాశాల సిపిడిసి సెక్రటరీ, స్థానిక సర్పంచి గూడపాటి కేశవరావుతో కలిసి శనివారం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.మల్లేశ్వరరావు స్పోర్ట్స్ కిట్ అందించిన బాబ్జిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.మల్లేశ్వరరావు, అధ్యాపకులు ఎం.ఉషారాణి, కె.ఇందిరాకుమారి, ధారావతు మల్లేష్, బి.రాజు, ఎం.విజయకృష్ణ, సిబ్బంది కుమార్‌రాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో బ్రహ్మాస్త్రమని, సమాచార హక్కు చట్టాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పిఎన్‌వి.ప్రసాద్ అన్నారు. తహశీల్దార్ కార్యలయం వద్ద ఇండియన్ యాక్ట్స్ అవేర్‌నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ జి.పవన్‌కుమార్, ఎంఆర్ఐ యూనస్ ఖాన్, ఇండియాన్ యాక్ట్స్ అండ్ అవేర్‌నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు, రాష్ట్ర ఛైర్మన్ సయ్యద్ లాల్ సాహెబ్, మండల ఛైర్మన్ పల్లగాని పాపారావు, సభ్యులు డి.దినేష్, టి.కోటేశ్వరరావు, వై భవానీశంకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ముసునూరు

స్థానిక హైస్కూల్‌లో విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ క్రైమ్ డయల్ 112పై శనివారం ముసునూరు ఎఎస్ఐ బేగ్, పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

భర్త మరణాన్ని తట్టుకోలేక...

ఏలూరు స్పోర్ట్స్ :భర్త మరణాన్ని తట్టుకోలేక వృద్ధురాలు తమ్మిలేరులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరు పవర్‌పేట కంకణాల వారి వీధికి చెందిన పూడి నారాయణమ్మ భర్త ఎర్రయ్య శనివారం అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. భర్త మరణాన్ని భరించలేని ఆమె శనివారం మధ్యాహ్నం ఏలూరు తంగళ్లమూడి వంతెన పైనుండి తమ్మిలేరులోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన స్థానికులు తమ్మిలేరులోకి దిగి ఆమెను రక్షించి చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం ఎప్పుడో?

అధికారుల సంతకాల కోసం సిఇఒల అవస్థలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని పలు సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం జరగలేదు. కొన్ని చోట్ల నియామకాల ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. సహకార వ్యవస్థ ప్రక్షాళన తర్వాత కమిటీల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఎన్నికలు నిర్వహించే వరకు త్రిసభ్య కమిటీలను నియమించాలని యోచిస్తోంది. అన్ని సొసైటీల్లో ఇంకా నియామకాలు జరగలేదు. ముదినేపల్లి మండలంలో 15 సహకార సంఘాలున్నాయి. మండలంలో వాడవల్లి, ఉప్పరగూడెం, చిగురుకోట, చేవూరు, గోగినంపాడు, కొర్రగుంటపాలెం, బొమ్మినంపాడు, వడాలి, పెదపాలపర్రు సొసైటీల ప్రమాణస్వీకారం జులై 2025లో తొమ్మిది సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమించారు. ముదినేపల్లి, దేవపూడి, దాకారం, గురజ, పెనుమల్లి సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకాలు జరగలేదు. వైవాక సొసైటీకి త్రిసభ్య కమిటీ నియామకం జాబితా వచ్చింది. త్రిసభ్య కమిటీ సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు టిడిపి, జనసేన, బిజెపిల మధ్య గ్రామస్థాయి రాజకీయ కలహాలతో త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం జరగలేదు.

ముదినేపల్లి సొసైటీ భవనం

సంతకాల కోసం అవస్థలు

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం జరగని సొసైటీల్లో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగుతుంది. ప్రత్యేక అధికారులు ఏలూరు, మచిలీపట్నాల్లో ఉంటున్నారు. ఒకో అధికారి నాలుగైదు సొసైటీల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో సొసైటీలకు సంబంధించిన సొసైటీ సిఇఒలు సంతకాల కోసం అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయంలో వారంలో కనీసం రెండు, లేక మూడు రోజులు అధికారుల చుట్టూ ప్రయాణం సాగించాల్సి వస్తుంది. మరోపక్క సొసైటీలో కంప్యూటీకరణ చేయడం, ఇతర పనుల్లో సొసైటీ సిఇఒలు నిమగ్నమయ్యారు.

జాప్యం

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం అనేక చోట్ల జరగలేదు. దీనికి స్థానికంగా సర్దుబాట్లు చేయలేకపోవడం వంటి కారణాలు ఉన్నాయి.

కారణాలు

సహకార వ్యవస్థను ప్రక్షాళన చేసిన తర్వాత కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ప్రస్తుతం ఎన్నికలు పూర్తయ్యే వరకు త్రిసభ్య కమిటీలను నియమించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

విద్యా ప్రమాణాలు మెరుగు పర్చడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లాలో నిరుపేద విద్యార్థులకు విద్యా ప్రమాణాలను మెరుగు పరచడమే లక్ష్యంగా విజయకేతనం 3.0 పుస్తకాలు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా రూపొందించినట్లు జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో శనివారం పదో తరగతి స్టడీ మెటీరియల్ విజయకేతనం 3.0 పుస్తక మహోత్సవంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్, ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య సంయుక్తంగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ గతేడాది ఈ పుస్తకాల వల్ల పదో తరగతి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ పుస్తకాన్ని రూపొందించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావిధానంలో అనేక మార్పులు తీసుకొచ్చారని, ప్రతిఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలని చెప్పారు. ఏకాగ్రతతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

డిప్యూటీ సిఎం పర్యటనా ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ఈ నెల 24వ తేదీ ద్వారకాతిరుమల మండలం ఐఎస్.జగన్నాధపురం కొండపై కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వస్తున్నందున ఏర్పాట్లను, హెలిప్యాడ్ నిర్మాణాన్ని, భద్రత చర్యలను గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎఎంసి వైస్ ఛైర్మన్ పోతన ధర్మరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, మండలాధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కామవరపుకోట

విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది

సృష్టి ఆర్ట్స్ అకాడమీ, ఒంగోలు వారు నిర్వహించిన నేషనల్ చిల్డ్రన్స్ యూత్ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో కామవరపుకోట జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ విద్యార్థులు బాల చిత్రకళ అవార్డు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివిఎస్.గవర్రాజు తెలిపారు. ఎం.మీనాక్షి, కె.లాస్య, ఎం.యశ్వంత్ రామిరెడ్డి, జి.అర్చన, బి.ధనరాజేశ్వరి, బి.శాంతకుమారిలు గోల్డ్‌మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి పోటీలకు ముందుకు నడిపించిన డ్రాయింగ్ మాస్టారు ఎమ్‌డి.ఇర్షాద్ అహ్మద్‌ను పలువురు అభినందించారు. అవార్డులు విద్యార్థులును, డ్రాయింగ్ మాస్టార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివిఎస్.గవర్రాజు, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ పి.గస్‌బాబు, వివిఎస్ఆర్.మూర్తి, పాఠశాల సిబ్బంది సెక్రటరీ ఎన్.సత్యనారాయణ, జె.మోహన్‌రావు, శివకిషోర్, సుశీల, శ్యామల, పాఠశాల సిబ్బంది అభినందించారు.

ప్రజలకు స్వచ్ఛ తాగునీరందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు నగర ప్రజలకు రెండు పూటలా శుద్ధి చేసిన తాగునీరు అందించడమే లక్ష్యంగా యుద్ధ ప్రాతిపదికన మెయింటినెన్స్ పనులు జరుగుతున్నాయని నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో హెడ్ వాటర్ వర్క్స్ (పంపుల చెరువు)లో జరుగుతున్న మెయింటినెన్స్ పనులను శనివారం కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఎంఇ సురేంద్రబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్‌లో ఉన్న ఆరు ఫిల్టర్ బెడ్స్‌లో ఇన్‌పుట్, అవుట్‌పుట్ వాల్స్ పూర్వం ఎప్పటివో కావడంతో అవి తుప్పుపట్టే పరిస్థితికి వచ్చి వాల్వులు డ్యామేజ్ అవుతున్నాయన్నారు. వాటి స్థానంలో కొత్త వాల్స్ బిగిస్తున్నామన్నారు. ఇప్పుడు బిగిస్తున్న వాల్వు పదేళ్ల సంవత్సరాల వరకు గ్యారెంటీ ఉంటుందని, ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు. నగర ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించడం కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నామని, ప్రజలు తాగునీటిని వృధా చేయకుండా వాడుకోవాలని కోరుతున్నామన్నారు.

పేరు మార్పు/సవరణ

నా కుమార్తె యరకరాజు లిఖిత లాస్య వర్మ D/o యరకరాజు రఘు రామ వర్మ, నివాసం : డోర్ నెం. 4-32, ఉయ్యాల స్తంభాల వీధి, కొణితవాడ, పశ్చిమగోదావరిజిల్లా. ప్రస్తుతం నా కుమార్తె ఆధార్‌లో ఆమె పేరు **యరకరాజు లిఖిత లాస్య వర్మ** అని నమోదు కాబడినది. ఇప్పుడు 10వ తరగతి మార్కుల జాబితా ప్రకారం మార్పు చేయగా **యరకరాజు లిఖిత లాస్య ప్రియాంక** D/o **యరకరాజు రఘు రామ వర్మ** (YARAKARAJU LIKHITHA LASYA PRIYANKA D/O YARAKARAJU RAGHU RAMA VARMA) గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నాకుమార్తె పేరు **యరకరాజు లిఖిత లాస్య ప్రియాంక** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

చిరు ధాన్యాల సాగు లాభదాయకం

మార్టేరు పరిశోధన సంస్థ సహసంచాలకులు శ్రీనివాస్

ప్రజాశక్తి - టి.నరసాపురం

చిరు ధాన్యాల సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని మార్టేరు పరిశోధన సంస్థ సహ సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కేతవరంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏరువాక కేంద్రం ఏలూరు షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక, చిరు ధాన్యాల సాగుపై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ మాట్లాడుతూ వరి, మొక్కజొన్న సాగు చేస్తున్న ప్రాంతాల్లో చిరు ధాన్యాలను సాగు చేసుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను పొంది మంచి ఆదాయాన్ని పొందాలని ఆయన తెలిపారు. రోజువారీ ఆహారంలో చిరు ధాన్యాలను జోడించి మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఏరువాక కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ కె.ఫణికుమార్ మాట్లాడుతూ చిరు ధాన్యాల సాగులో మెళకువలు, చిరు ధాన్యాల అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి పి.ప్రియాంక, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తి, ఉప సర్పంచి భీమవరపు జగన్మోహన్‌రావు, వెలిది నాగబాబు, చల్లగుళ్ల రమేష్‌బాబు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, సచివాలయం సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), TADEPALLIGUDEM
I.A.No.1191/2025
IN
O.S.No.110/2016

Between:
1.Parimi Padmasri ... Petitioner/ Plaintiff
And
1.Parimi Venkata Rao (died)
2.Parimi Krishna Rao (died) and others
...Respondents/Defendants

To
Respondent 7 :
7. Parimi Priyanka, D/o. Krishna Rao, Age 31 years, Hindu, Female, D.No.4-38, Pedatepalli village, Tadepalligudem Mandal, TPG-PJCJC.

Please take notice that the above suit is filed by the petitioner/plaintiff against the respondents/defendants. The matter is posted for the appearance of the above respondent/defendant No.7 on dt. 28-11-2025 from 10.30 A.M. onwards, on which day you may appear in person or through your advocate and file your objections/pleadings if any. Otherwise, the matter will be adjudicated according to law in your absence.

G.Syama Prasad Mukherjee,
N. Surya Mani,
Advocates,
Tadepalligudem.
Tadepalligudem.
Date: 22-11-2025

ఎన్ఆర్ఐ ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు

మండల పరిధిలోని పోతవరప్పాడు ఎన్ఆర్ఐ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు డాక్టర్ ఆర్‌విఆర్ నాలెడ్జ్ సెంటర్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ రావి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశ్యంతో స్థాపించిన ఎన్ఆర్ఐ కళాశాల నూరు శాతం అడ్మిషన్లు సాధించి 1800 మందితో ఫ్రెషర్స్ డే జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కళాశాల సిఇఒ తేజ సాయి మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక, డ్యాన్స్ కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్, డైరెక్టర్స్ పలు విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని మక్కినవారిగూడెం సొసైటీ చైర్ పర్సన్ ఆచంట సూర్యనారాయణ తెలిపారు. మండలంలోని మక్కినవారిగూడెం సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ గోడౌన్‌లో రైతు సేవా కేంద్రం ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సొసైటీ ఛైర్మన్ ఆచంట సూర్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు దళారుల నుంచి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మడం శ్రేయస్కరమన్నారు. నాణ్యమైన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా మద్దతు ధర లభిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఒ యువివి.సత్యనారాయణ, విఆర్ఒ వెంకట రమణ ప్రసాద్, విఎఎ మధు, విహెచ్ఎ అఖిల, వాసిరెడ్డి రామ్మోహనరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

కుష్టును ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవాలి

భీమడోలు : కుష్టువ్యాధిని ముందస్తుగా గుర్తించి తగు చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతులుగా కొనసాగడంతో పాటు అంగవైకల్యం బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చని కుష్టు, ఎయిడ్స్, టిబి జిల్లా అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ మేరకు వివిధ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఆశాలు కుష్టు వ్యాధిని ప్రాథమికంగా గుర్తించే సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జాహ్నవి రెడ్డి, డాక్టర్ శరణ్య, అధికారి మధుసూదనరావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సర్వే కార్యక్రమాన్ని జిల్లా అధికారి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కుష్టు వ్యాధిని ప్రాథమికంగా గుర్తించే అంశాల గురించి వివరించారు. అనుమానితులకు ఆరోగ్య కేంద్రాల వద్ద పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ జరిగిన రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి తెస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు ఇందిర, రామకృష్ణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నూజివీడు గ్రామీణ సిఐ కె.రామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని గొల్లగూడెంలో ఉన్న చుక్కపల్లి పబ్లిక్ స్కూల్‌లో శనివారం సాయంత్రం విద్యార్థినులకు పోక్సో చట్టం, గుడ్, బ్యాడ్ టచ్, ఆన్‌లైన్ మోసాలు, డయల్ 112పై ఆయన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.శుభశేఖర్, ఎఎస్ఐ వెంకట్రావు పాల్గొన్నారు.

టిడిపి మండలాధ్యక్షులుగా విష్ణుమూర్తి

చింతలపూడి : టిడిపి చింతలపూడి మండలాధ్యక్షులుగా చింతం విష్ణుమూర్తి నియమితులైనట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విష్ణుమూర్తికి పలువురు అభినందనలు తెలిపారు.

పట్టణ అధ్యక్షులుగా అప్పారావు

టిడిపి చింతలపూడి పట్టణ అధ్యక్షులుగా తాటి అప్పారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

MUNICIPAL CORPORATION, ELURU

TENDER NOTICE No.207/General/2025-26, Dated.22.11.2025

The Commissioner, Municipal Corporation, Eluru inviting tenders from the interested, eligible Contractors for **"Providing 200 MM dia HDPE Pipe Lines, Providing CC Drains and Culverts and Providing Retianing Wall in Eluru Municipal Corporation"** with an amount of Rs.171.67 Lakhs for 6 works.

Last date for receipt of application towards tender schedule is 28.11.2025. Last date of receipt of tenders is 29.11.2025. Further details can be known from this office detailed tender notice or Contact Commissioner, Municipal Corporations, Eluru, Eluru District (Phone/Fax: 08812-232101.)

Sd/- Commissioner, Municipal Corporation, Eluru.

పాసు పుస్తకం పోయినది

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, చిల్లబోయినపల్లి గ్రామానికి చెందిన కండెపు వెంకట లక్ష్మి, భర్త వెంకటేశ్వరరావు అను ఆమె యొక్క రైతు వారి పాసు పుస్తకం ఖాతా నెంబరు 703 పుస్తకం నెంబరు 712197 గల పాసు పుస్తకం చిల్లబోయినపల్లి గ్రామం నుండి ముసునూరు గ్రామానికి జిరాక్స్ నిమిత్తం వెళ్లి వస్తుండగా, మార్గమధ్యంలో జారి పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సునకు తెలియచేయగలరు.

కండెపు వెంకటలక్ష్మి, భర్త వెంకటేశ్వరరావు ముసునూరు మండలం, చిల్లబోయినపల్లి గ్రామం, సెల్: 6303349769.

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.93/2025 in E.P.No.22/2023 in O.S.No.11/2019

Between:
కదలి సింహాద్రమ్మ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరపున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు,
భీమవరం ప.గో.జిల్లా.
తేది.28-11-2024 సెల్: 9849919010

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.95/2025 in E.P.No.24/2023 in O.S.No.7/2019

Between:
వీరవల్లి వెంకట నాగమణి అనే శ్రీరేఖ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరపున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు,
భీమవరం ప.గో.జిల్లా.
తేది.28-11-2024 సెల్: 9849919010

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.94/2025 in E.P.No.23/2023 in O.S.No.9/2019

Between:
వీరవల్లి లక్ష్మి నరసమ్మ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరపున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు,
భీమవరం ప.గో.జిల్లా.
తేది.28-11-2024 సెల్: 9849919010

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.92/2025 in E.P.No.21/2023 in O.S.No.175/2019

Between:
వీరవల్లి లక్ష్మి నరసమ్మ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరపున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు,
భీమవరం ప.గో.జిల్లా.
తేది.28-11-2024 సెల్: 9849919010

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి ప.గో.జిల్లా, ఏలూరు వారి కోర్టులో
E.P.5/2017 in O.S.125/2011

Between:
కిలారు చంద్రశేఖర్‌రావు (Died),
శ్రీమతి దుద్దుంపూడి లక్ష్మీవెంకటప్రసన్న,
శ్రీమతి చిలకలపూడి అనురాధ ...DHRs
And
గుత్తా కౌశలేంద్రరావు ...JDR/ప్రతివాది

పై నంబరు గ్రంథములో డిక్రీ బాకి వసూలు కొరకు JDR/ప్రతివాది సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో ఈ క్రింది షెడ్యూలు దాఖలాస్తి రాస్తిని, పైకోర్టు వారి ఎదుట ది.8-12-2025వ తేది, ఉదయం గం॥10-30 ని॥లకు వేలం వేయుదురు, వేలం పాటలో యావన్మంది పాల్గొని పాడుకోవచ్చును.

షెడ్యూలు

అయిటం నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, చాటపర్రు గ్రామ పంచాయతి, చాటపర్రు గ్రామంలో గల Ac 5-67 సెంట్లు లో R.S.No.691/1B లో - Ac 1-29 సెంట్లు భూమికి హద్దులు
తూర్పు: అరిగెళ్ళ వీరయ్య వగైరాల భూమి
దక్షిణం: ఇరిగేషన్ కెనాల్
పడమర: గుత్తా వెంకట కృష్ణారావు భూమి
ఉత్తరం: ఇరిగేషన్ కెనాల్
ఈ హద్దుల మధ్య Ac 1-29 సెంట్లు వేలం వేయించవలయును. ది.07-11-2025వ తేదీన కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
DHR విలువ రూ.907200/-
అమీనా విలువ రూ.3916000/-

ఈ శ్రీనివాస బాబు
ఏలూరు అడ్వకేట్, ఏలూరు.
తేది.22-11-2025 సెల్: 9440188498